క్లుప్తంగా

సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించండి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌అర్బన్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో మాదిగలకు అన్యాయం జరుగుతుందని, ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నను కోరారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్, పాలేపు గణేష్, బరుకుంట సుభాష్, నవీన్, అశోక్, సునీల్, రాజేశ్, స్వామి, అనిల్, భూమయ్య, అఖిల్, రాజు, దశరత్, నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తాంసి: ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ కంట్రోలర్ సాంబయ్య కోరారు. ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందిస్తున్న రవాణా సేవలు వివరించేందుకు ప్రజారవాణా చైతన్య రథం ఏర్పాటు చేశారు. సోమవారం భీంపూర్ మండల కేంద్రంలో కళాబృందం సభ్యులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీం లీడర్ సాంబయ్య, సభ్యులు శంకర్, రాజు, శ్రీనివాస్, వెంకటస్వామి, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం

ఆదిలాబాద్‌టౌన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన న్యాయవాది అనిల్‌కుమార్‌కు ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాదులు ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు నాగేశ్వర్, వెండి భద్రేశ్వర్‌రావు, చందుసింగ్, మోహన్‌సింగ్, సంతోష్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన వైద్యాధికారులు

జైనథ్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం రెగ్యులర్ వైద్యాధికారిని కేటాయించింది. ఈమేరకు సోమవారం డాక్టర్ నయనతార విధుల్లో చేరారు. ఆమెను సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.
బేల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రెగ్యూలర్ వైద్యుడిగా వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు మెడికల్ సూపర్‌వైజర్‌లు, స్టాఫ్‌నర్సులు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ నర్మద, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు మంజూరు

బోథ్: మండలంలోని కస్గుట్ట గ్రామంలో మున్నూరుకాపు సంఘ భవనం ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు ఎంపీపీ తుల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సుహాసినీరెడ్డి

ఎదులాపురం: ఆదిలాబాద్ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలు లేని వార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినీ రెడ్డి డిమాండ్ చేశారు. ఈవిషయమై సోమవారం ఐసీడీఎస్ డీబ్ల్యూవో మిల్కాను కలిసి వినతిపత్రం అందజేశారు. పలువార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు లేక గర్భిణులు, చిన్న పిల్లలు పౌష్టికాహార లోపానికి గురవుతున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక

ఉట్నూర్‌రూరల్: మండలంలోని కన్నాపూర్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీలను నాయకులు దాసండ్ల ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మాజీ కోఆప్షన్ మెంబర్ ముజీబ్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జుగాదిరావు, సతీశ్, మనోహర్, జంగు, చిత్రు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

తాంసి: భీంపూర్ మండలంలోని గోముత్రి గ్రామానికి చెందిన రణవీర్ అనే యువకుడు సోమవారం అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేశాడు. వడూర్ గ్రామానికి చెందిన వందన అనే మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం ఉండగా రక్తదానం చేసి అండగా నిలిచాడు.

సమస్యల్లో వారసంత



కవర్లు కట్టుకుని కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

- కనీస సౌకర్యాలు కరువు
- తీవ్ర ఇబ్బంది పడుతున్న వ్యాపారులు, వినియోగదారులు

తాంసి: ప్రతీ ఆదివారం భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించే వారసంత సమస్యల్లో కొట్టుమిట్టడుతోంది. మండలంలోని అందర్‌బంద్, గోన, బెల్సరీ రాంపూర్,కరంజి, అంతర్గాం, అర్లి(టి), ధనోరా, నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల ప్రజలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు వచ్చి వారికి అవసరమైన వస్తువులు, సరుకులు, కూరగాయలు కొనుగోలు చేస్తారు. సరసమైన ధరలకే సరుకులు లభిస్తుండడంతో అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. కానీ కనీస సౌకర్యాలు లేక ప్రజలు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.

ఆదాయం ఉన్నా.. సౌకర్యాలు సున్న

ప్రతీ వారం నిర్వహించే వారసంతలో వ్యాపారుల సౌలభ్యం కోసం గత ఏడాది నాబార్డ్ నిధులతో డ్రీమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో రెండు షెడ్లు నిర్మించారు. వీటితో పాటు మరుగుదొడ్లు, మూత్రశాలలు సైతం నిర్మించారు. షెడ్లు వ్యాపారులకు సరిపోకపోవడంతో సంత ఆవరణలో చెట్ల కింద, టర్పాలిన్ కవర్లను కప్పి వ్యాపారం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సంతకు వచ్చే ప్రజలు తాగునీరు సైతం కొనుగోలు చేయాల్సి వస్తుందని వినియోగదారులు వాపోతున్నారు. సంత నిర్వహణ ద్వారా లక్షల ఆదాయం వస్తున్నా.. కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమౌతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారసంతలో సౌకర్యాలు కల్పించాలని ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

వసతులు కల్పిస్తాం..



ప్రతీ ఆదివారం నిర్వహించే వారసంతలో వసతులు కల్పిస్తాం. ఇప్పటికే నాబార్డు సహకారంతో రెండు షెడ్లను పూర్తి చేసి అందుబాటులో తీసుకువచ్చాం. తాగునీటి కోసం ట్యాంకు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తాం.
– మదాలి లింబాజీ, సర్పంచ్, భీంపూర్

తాగునీటి సౌకర్యం కల్పించాలి



భీంపూర్ వారసంతో కనీస సౌకర్యాలు లేవు. దీంతో ప్రజలు దిక్కులేని పరిస్థితిలో వస్తువులు కొనుగోలు చేయాల్సి వస్తుంది. తాగునీరు లేక వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వసతులు కల్పించాలి.
– రాకేష్ యాదవ్, బీజేపీ నాయకుడు

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌అర్బన్: దేశంలోని అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. యువతను రెచ్చగొడుతూ కుల, మతాలకు చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గడుపుకునే బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మావలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ నేతల మాటలను, దుష్ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కేంద్రంలో బీజేపీని ఢీకొట్టే సత్తా సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉందన్నారు. ఇకనైనా బీజేపీ నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, మెట్టు ప్రహ్లాద్, రాజు, సాగర్, ఎజాజ్ పాల్గొన్నారు.

సంఘాల అభ్యున్నతికి పాటుపడాలి

ఆదిలాబాద్‌అర్బన్: కుల సంఘాల ప్రతినిధులు ఐక్యంగా ఉంటూ సంఘాల అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం పట్టణంలోని విశ్వకర్మ ఆలయంలో పట్టణ స్వర్ణకారుల సంఘం నాయకుల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. నూతన కమిటీ సభ్యులను శాలువా, పూల మాలలతో సత్కారించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, వేణుగోపాల్, నాయకులు ఉదారి నగేష్, సత్యం, అనిల్, భాస్కరాచారి, అశోక్ స్వామి పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

ఆదిలాబాద్‌రూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిశాయి. గెలుపొందిన జట్లకు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేష్, సర్పంచ్ పెందూర్ గంగారాం, అలిశెట్టి నాగన్న, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మి రాజు, వైస్ చైర్మన్ బొమ్మకంటి రమేష్, ఆత్మ చైర్మన్ జిట్ట రమేష్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

రెడ్డిల సంక్షేమానికి కృషి

ఆదిలాబాద్: రెడ్డి సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో రెడ్డి సంఘ భవన స్థలం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ పవన్ నాయక్, నారాయణ రెడ్డి, రాంరెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి, సుహాసిని రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

‘సమస్యల పరిష్కారంలో విఫలం’



మాట్లాడుతున్న మాజీ ఎంపీ రాథోడ్ రమేష్

ఇంద్రవెల్లి: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా.. అభివృద్ధి జాడ కనిపించడం లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో దొరల పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారన్నారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, ఆరెల్లి రాజలింగు, రాథోడ్ భీంరావ్, లహానే గిరిధర్, మోరే దిలిప్, మస్కే రాజువర్ధన్, ముండే రాజేశ్వర్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ రాథోడ్ సజన్

నేరడిగొండ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలను ఎంఈవో భూమారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈపోటీల్లో 25 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి, 16 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, గోడం జ్యోతిరాం, ఎలావెన్ క్రికెట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మోహన్, సాఫ్ట్‌బాల్ ప్రధాన కార్యదర్శి నాగరాజ్, కె.తిరుపతి, పీఈటీలు కవిత, గౌతమ్, సునీత, గణేష్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

తలమడుగు: యువత అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఎస్సై ప్రవళిక అన్నారు. సోమవారం మండలంలోని పల్సి(బి) గ్రామంలో శివశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్‌రాష్ట్ర కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడకారులను పరిచయం చేసుకున్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, ప్రతాప్, సర్పంచ్ అంగుర్,, హనుమంత్, ఝరి సర్పంచ్ రఘు, త్రియంబక్, రఫీక్ పాల్గొన్నారు.

‘మైనార్టీలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు’



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరడిగొండ: మైనార్టీలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మైనార్టీ యువ నాయకుడు ఎండీ సద్దాం అన్నారు. మైనార్టీ రుణాల యూనిట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల సూపరింటెండెంట్ చక్రపాణికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం కేవలం రెండు యూనిట్లు కేటాయించడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో యువకులు పాషా, అజీమ్, ముజీబ్, సయ్యద్ సాబీర్, ముఖ్తియార్, అద్నాన్, షబ్బీర్, అవైజ్, ఆమేర్, జమాల్, తోహిద్, ఫైజాన్, శద్దు, సయ్యిద్ పాల్గొన్నారు.

పరామర్శ

ఎదులాపురం: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే సోదరుడు రాథోడ్ బిక్కు నాయక్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సాజిద్‌ఖాన్ పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.
ఇచ్చోడ: బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సోమవారం ఆదిలాబాద్‌లోని ఆయన స్వగృహంలో ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే తమ్ముడు బిక్కు నాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ నిమ్మల శివకుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: పీఆర్టీయూ తెలంగాణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఆమె చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నూర్‌సింగ్, నికేష్, మోహన్‌సింగ్, ప్రకాష్, దినేష్ పాల్గొన్నారు.

- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఇందులో నాయకులు ముజఫర్ హుస్సేన్, సూర్యకాంత్, జయశీల, శశికళ పాల్గొన్నారు.
- **ఆదిలాబాద్‌రూరల్:** పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎంఈవో కార్యాలయం ఎంఈవో జయశీల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఆరె భాస్కర్, దాసరి వెంకటరమణ, విద్యాసాగర్ రెడ్డి, వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.
- **తాంసి:** టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను సోమవారం భీంపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ మహేంద్రనాథ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి, కిష్టు, భీంరావు, బలిరాం, లక్ష్మణ్, జమీల్ పాల్గొన్నారు.
- **నార్నూర్:** గాదిగూడ మండలంలోని లోకారి(కె)లో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను సోమవారం పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు మెస్రం లింగు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఝరి ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.
- **నేరడిగొండ:** స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఎంఈవో భూమారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, డీటీ జగదీశ్వర్‌లతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్, ఎం.మహేందర్, ఎస్. రామకృష్ణ, పాషా, బ్రహ్మానందం, తానాజీ, జగదీశ్వరి పాల్గొన్నారు.
- **ఆదిలాబాద్‌టౌన్:** యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను డీఈవో ప్రణీత సోమవారం ఆవిష్కరించారు. డైరీలో ఉపాధ్యాయులకు సంబంధించిన సమాచారం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వామి, అశోక్, సురేఖ, సూర్యకుమార్, శ్రీనివాస్, విలాస్, ఇస్తారి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ కిరణ్ కుమార్

బోథ్: మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ డిగ్రీ కళాశాలలో సీఐ కిరణ్ కుమార్ సోమవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై రవీందర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లెక్చరర్లు ప్రవీణ్ రెడ్డి, జాతీయ సేవా సమితి ప్రోగ్రాం అధికారులు కార్తీక్, సతీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. వీధి దీపాలు లేక ఇబ్బందులు



నేరడిగొండ: మండల కేంద్రంలోని సర్వీసు రోడ్ల వెంట చీకటి అలుముకుంది. రోడ్లకు ఇరువైపులా వీధిదీపాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. రాత్రి సమయంలో బస్సు కోసం నిరీక్షించే ప్రయాణికులు భయాందోళనకు చెందుతున్నారు.
- సంబంధిత అధికారి: శ్రీనివాస్, నేషనల్ హైవే పీడీ , ఫోన్: 82839 01205

ఘనంగా వైకుంఠ ఏకాదశి



జైనథ్: పూజలు చేస్తున్న భక్తులు

జైనథ్: మండలంలోని అడ గ్రామంలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం వైకుంఠ ఏకదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈపర్వదినాన విష్ణు దేవుడే వైకుంఠ వీడి ముక్కోటి దేవతలతో భూలోకానికి వస్తాడని భక్తుల నమ్మకం. ఆయురారోగ్యాలు, సుఖశాంతులు ప్రసాదించాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.
ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మ ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు మహేశ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



ఇచ్చోడ: సిరిచెల్మ ఆలయంలో..

కాంగ్రెస్ నాయకుల అరెస్టు



జైనథ్: పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు



బజార్‌హత్నూర్‌లో..



ఉట్నూర్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

జైనథ్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. జైనథ్ ఎంపిటీసీ కొడిచర్ల సుదర్శన్, అల్లూరి అశోక్ రెడ్డి, పిడుగు స్వామి యాదవ్, సయ్యద్ షాబీర్, నారకట్ల వెంకన్న, రెంజర్ల రాజన్న అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

బజార్‌హత్నూర్: స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించి, సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామస్‌పెల్లి శేఖర్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో గూడల శేఖర్, బత్తుల రమేష్, బాల రవి, అనిల్, గణేష్, ఆత్మారాం పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం..

ఉట్నూర్: రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మా భొజ్జు మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎనిమిదేళ్ల పాలనలో కుటుంబం అందినకాడికి దోచుకుందన్నారు. పంచాయతీ నిధులు దారి మళ్లించడంతో సర్పంచ్‌లు ఆత్మహత్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బిరుదుల లాజర్, షేక్ సలీం, దూట రాజేశ్వర్, బచ్చల రవి, గుణవంత్ రావ్, తుకారాం, ప్రేం, జైవంత్‌రావ్ పాల్గొన్నారు.
బోథ్: రాష్ట్రంలో పంచాయతీ నిధులను సర్పంచ్‌లకు తెలియకుండా మళ్లించడంపై కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ సర్కారుపై మండిపడ్డారు. సోమవారం హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని వెళ్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మల్లేష్, మహేందర్, షేక్ రజియా బేగం, నాసర్ అహ్మద్ పాల్గొన్నారు.

చెత్త బుట్టలు వినియోగించుకోవాలి



చెత్త సేకరిస్తున్న సిబ్బంది

నేరడిగొండ: చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలు వినియోగించుకోవాలని పటేల్ కేఎస్ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.సూర్యనారాయణ అన్నారు. స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుకు ఇరువైపులా పడేసి చెత్తను సిబ్బందితో కలిసి సేకరించారు. స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాన్ని ఈనెల 1 నుంచి 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్‌చార్జి కె.రామ్‌మోహన్ రెడ్డి, టోల్ ఇన్‌చార్జి పూసపత్రి వినేష్, పెట్రోలింగ్ అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.